శ్రీఘుష్మలింగేశ్వరశతకము.

ఇది

తాడిమళ్ల వేంకటకవిగారిచే

రచియింపఁబడినది.

13592

మొదటికూర్పు 500.

శ్రీఆంధ్రప్రచారిణీ ముద్రాక్షరశాల,

నిడదవోలు.

1913.

[కాపీరైటు]. [వెల రు 0-1-0

శ్రీసదాశివాయనమః.

శ్రీరస్తు—శుభమస్తు.

శ్రీముఖలింగేశ్వరశతకము.

శ్రీగిరిజాప్రాణేశ్వర
వాగీశసురేశశ్రీశ ♦ వందితచరణా
యోగీంద్రహృదయనిలయా
భోగాయుత యభ్రకేశ ♦ ముఖలింగేశా. 1

క. హరిపరమేష్ఠులకైనను
దరమా నీమాయఁ దెలియ ♦ దర్పకవైరీ
నరులనఁగ నెంతవారలు
పురహర భవపాశనాశ ♦ ముఖలింగేశా. 2

క. ఘనసాంఖ్యతారకంబులు
బహుపడిగ్రంథములు చాలఁ ♦ బఠియించినచో
ననుభవము గల్గనేర్చునె
మొనసినగురుశిక్ష లేక ♦ ముఖ. 3

క. సారముగల నీనామము
నేరిలపతియించునాతఁ ♦ డిహాపరసుఖముల్
కోరికదీరగడించును
భూరిగుణాన్వితగణేశ ♦ ముఖ. 4

క. శివపంచాక్షరిమంత్రము
నవిరళముగజపము సేయు ♦ నట్టిమహాత్ముండ్
దివికరతలమునఁ గాంతురు
భువినిస్సందేహముగను ♦ ముఖ. 5

క. నులమూత్రరక్తమాంసం
బులచేనిర్మింపఁబడిన ♦ బూటకఘటముల్
కలలోనఁగనుపదార్థం
బులుగా నమ్ముదురు బుధులు ♦ ముఖ. 6

క. చూచినఁగనఁబడు వింతగ
యోచనసేయంగ నేమి ♦ యును లేదు జగం
బీచరితమెన్న పాపవి
మోచనముగుచిత్ప్రకాశ ♦ ముఖ. 7

క. చేతోమోదముతో శివ
నీతులు చెప్పుదురుగాని ♦ నీమాటలిసం

ప్రీతిఁగని దాఁటనేర్తురె
భూతలమునఁబ్రభకేశ ♦ ముఖ.

క. గురుశిక్ష లేని విద్యలు
పరువడి నేర్చినను పట్టు ♦ పడవెన్నటికిన్
ధర నెట్టివారికైనను
పురహర భవహర శివేశ ♦ ముఖ. 9

క. ఎన్నఁగ సంసారములో
నెన్నాళ్లుండినను సౌఖ్య ♦ మెంతయు లేమిన్
గ్రన్నన రోసి తరింపరె
మున్ను వశిష్ఠాదిమునులు ♦ ముఖ. 10

క. ఎక్కడి తలిదండ్రులు సుతు
లెక్కడి బాంధవులు చూడ ♦ నేరికి వారే
గ్రక్కున జీవుఁడు వెడలఁగఁ
బొక్కుచుఁ బోనోపరెవరు ♦ ముఖ. 11

క. ఇరువదియైదై పరగిన
పరతత్త్వరహస్యమెఱిఁగి ♦ పరువగ నట్టుపై
నిరువదియాఱిటఁ జేరినఁ
బురుషోత్తముఁడొందు ముక్తి ♦ ముఖ. 12

క. నీనాయనుదుర్వాచ్యము
పోనిచ్చిన నిహమునందు ♦ పూజ్యుండగు వే
మానమున బ్రహ్మపదవిని
బూనికతోఁగాంచునరుఁడు ♦ ముఖ. 13

క. యమనియమాదిసుకర్మలఁ
గ్రమమున సల్పంగవలయుఁ ♦ గలకాలము దు
ర్భ్రమరోసి ముక్తిదాకను
బొమముడిసందుసనుగనును ♦ ముఖ. 14

క. చిన్మయరూపంబుననా
యున్మణిమధ్యముననిల్చి ♦ యున్నపరేశున్
సన్మానముతోఁగాంచరె
మున్మునిసంఘంబులరయ ♦ ముఖ. 15

క. ఆసవిడనాడిసంసృతి
వాసనలనురోసి పట్టు ♦ వదలకయోగా
భ్యాసమున పరముగందురు
మోసములేకుండబుధులు ♦ ముఖ. 16

క. ధరనరయస్సృష్టిలోపల
నరజన్మము దుర్లభంబు ♦ న్యాయముగానా

పరమాత్ముఁ దెలియనగునో
పురహర యీజన్మమందె ♦ ముఖ. 17

క. గంగాయమునసరస్వతు
లుంగలసినతావునందు ♦ లోలుఁడవై యే
భంగమును లేక యెపుడు
పొంగుచు నుండెదవు మేశ ♦ ముఖ. 18

క. ధరకర్మబంధములచేఁ
బొరలుచు దుఃఖములఁబొంది ♦ పోదురుసరులే
పరసాధనఁ దెలియక యో
పురహరసుర వినుత పాత్ర ♦ ముఖ. 19

క. ఇలనరయ శుక్లశోణిత
ములచే నేర్పడిన దేహ ♦ మునుజూచిజనం
బులు మోహ మొందుదురుశివ
పొలుపారగ వట్టిభ్రమలు ♦ ముఖ. 20

క. భ్రాంతివిడ లేక మనుజులు
సంతతమజ్ఞానఘోర ♦ సాగరమునన
శ్రాంతమునుజిక్కియిడుముల
పొంతంబడుచుందురీశ ♦ ముఖ. 21

క. అరిషడ్వర్గారణ్యము
సురుచిరజ్ఞానాగ్నిచేతఁ ♦ జొప్పడఁ జేయం
దరమౌనె మూఢజనులకు
పురహర నీకరుణ లేక ♦ ముఖ. 22

క. మనసే సర్వంబాయెను
మనసే సంసృతియనంగఁ ♦ బరగెను వినమీ
మనసే కారణమనిరా
మునిపుంగవులెల్లఁ దొల్లి ♦ ముఖ. 23

క. పనుపడి ధర్మాధర్మము
లను దెలియక పాపకర్మ ♦ లను జేయుదురీ
మనుజులు జ్ఞానమెఱుంగక
మురహరసఖనుతసురేశ ♦ ముఖ. 24

క. కంటికిమింటికిమధ్యను
దంటఁగఁగనుపించుసూక్ష్మ ♦ తనువును గనియా
ఱెంటినెడఁబాసి చూచిన
ముంటును నీపథము వేగ ♦ ముఖ. 25

క. ధరనాదబిందుకళలను
గురుతెఱిఁగిన మనుజులెల్ల ♦ గోప్యంబున నా

పరమపదమందు దృష్టిని
మఱియుచునిల్పుదుకు మేశ ♦ ముఖ. 26

క. త్యాగశమంత్రంబెఱుఁగని
వాదులకును బ్రహ్మపదవి ♦ వచ్చునెతలఁపన్
వేదములు పెక్కుఁజదివిన
మోదంబున బోధ లేమి ♦ ముఖ. 27

క. పుట్టుటగిట్టుటపలఁపఁగ
నట్టినునో భ్రాంతులంచు ♦ వరబ్రహ్మపదం
బిట్టిదియనిగుర్తెఱిఁగియు
మాట్టిరి మునులెల్లముక్తి ♦ ముఖ. 28

క. ధరబట్టబయలుబ్రహ్మను
గురు తెలుఁగఁగరాదుతలఁప ♦ గుణహీనులకున్
గురుమూర్తి కరుణలేకను
పురహరశ్రీపార్వతీశ ♦ ముఖ. 29

క. గురుపదమున ననుభవమిల
నెఱుఁగనిమూఢాత్ములెల్ల ♦ నేయేవిద్యల్
గఱచినను గఱవకున్నను
బూరయూనెసత్ఫలము మేశ ♦ ముఖ. 30

క. గురుముఖమున నీమాయల
నెఱిఁగినపుణ్యులకు తీర్థ • మేగుట దేలా
స్థిరముగను మనసునిల్పిన
పురసంహారఫాలనేత్ర • ముఖ. 31

క. తనుదాను దెలియబ్రహ్మము
గను తాసని యోగదృష్టి • గనుపుణ్యాత్ముల్
పనిబూని సర్వకాలం
బును సాంబశివేశయీశ • ముఖ. 32

క. ఇల ననుభవమునఁదోఁచును
చెలువగుబ్రహ్మంబువింత • చేనోప్వారక్
ఘనమైనశక్తిజీవం
బులునిష్ఠలఁ దెలియరాదు • ముఖ. 33

క. గురుమూర్తికరుణగల్గిన
మరిచదువులవేలప్రకృతి • మంత్రము లేలా
ధరనిజము దెలిసినంతట
మురహరసఖ నిష్ఠ లేల • ముఖ. 34

క. ద్విగుణింప తత్పదంబున
నగుత్వంపదమసిపదంబు • నారెంటికిఁదా

పగునదియె యైక్యమనియిం
పుగ శివయోగీశులుం బల్కు ♦ ముఖ 35

క. వెలుఁగునకు నెల్ల వెలుఁగై
వెలుఁగదిగాక ను జెలంగు ♦ విశ్వములోనన్
దిలకింపననుభ వార్థం
బులఁ దెలియక చిద్భవంబు ♦ ముఖ. 36

క. లోపల వెలుపలఁ జూచిన
చూపట్టునె బ్రహ్మమరయ ♦ చోద్యంబునదా
జూపఁబడుబయులు లోపల
భూపు మలపూర్ణముగను ♦ ముఖ. 37

క. శివజీవుల భేదింతురు
వివరము దెలియకనుమాయ ♦ వేదులుతలఁపన్
శివజీవులకును భేదము
భువిఁగల్గునెయనుభవమున ♦ ముఖ. 38

క. నీటను బుట్టినలవణము
నీటనుగలిసినవిధంబు ♦ నిజమారయబల్
సూటిగను శివునిగలసిన
బూటక జీవుఁడె శివుండు ♦ ముఖ. 39

క. సత్తుకుజడమరయఁగసద
సత్తగునిలసత్తుసత్తు • సాధింపఁగనా
యత్తపడిసదసదాదుల
పొత్తునెఱుంగునదెయాత్మ • ముఖ. 40

క. సకలస్వావేశము నయఁగ
విదితంబుగ జీవుఁడంద్రు • వేదాంతవిదుల్
మదిఁగోసనిట్టిమర్మము
ముదమునఁ దెలియుంగ లేరు • ముఖ. 41

క. కలదని బ్రహ్మముఁ గొందఱు
నిలఁగలుగఁగ లేదటంచు • నెంతురుకొందర్
కలుములు లేములు నాత్మకు
పొలుపొందఁగఁగలగుణములె • ముఖ. 42

క. మతములుగల వెన్నైనను
హితమతిఁగలపంగబుద్ధి • హీనుఁడునిజస
మ్మతి మెఱుఁగలేక చెడున
ద్భుతమగుమాయలనుజిక్కి • ముఖ. 43

క. దేహాభిమానముడిగిన
సాహసవరులెల్లనూయ • సంసారముస్మం

దేహము గానాము మూర్తులు
మోహంబునఁ గల్గెనండ్రు ♦ ముఖ. 44

క. వివరింపనతిరహస్యము
నవిరళముగ బట్టబయల ♦ టందుకు పెద్దల్
ప్రవిమలతత్త్వవివేకులు
భువి సామతనిజమటండ్రు ♦ ముఖ. 45

క. మాయను మాయగఁ జేసిన
పాయను తనకోర్కెలెల్ల ♦ భ్రాంతిరహితమై
మాయమగు మనసు చెదరక
మాయనలెన్ లోకమందు ♦ ముఖ. 46

క. పవనము బంధించిన ప్రా
భవమున నిలకాయసిద్ధిఁ ♦ బడయందగు నే
వివరింప కాయసిద్ధులు
భువి తొల్లిటికథలుగావె ♦ ముఖ. 47

క. పరికింప కాయసిద్ధిని
గరికెలు కాయలును కసరు ♦ గల్పిభుజింపన్
ధరనరులు నడుపఁజాలరు
పురహా తనమ్మంగవశమె ♦ ముఖ 48

క. గణుతింప చెనటిమానవు
లణిమాదిక సిద్ధులందు • నాసించినయా
న్నణిమధ్యమున్న పరముని
పుణాతఁ దగఁ జూడఁగలరె • ముఖ 49

క. చెలువందపుట్టగోచియు
బలుజడలును భూతిబెట్టి • ప్రాణంబుల-నొ
క్కిలఁ జేసియున్న బ్రహ్మను
పొలుపారగఁ గాంచఁగలరె • ముఖ 50

క. ఇలభంగుకల్లు సారా
యిలు ద్రావి మదించి మనుజు • డిండ్లిండ్లకు తా
బలిభిక్షమెత్తి తిరిగిన
పొలుపొందగ నాత్మ గనునె • ముఖ 51

క. మహినిహాపరములుగోరక
సహము విసర్జించి బ్రహ్మ • మరయుట సుఖమా
బహునిష్ఠ లేల సతతం
బుహా రాశ్రితకల్పభూజ • ముఖ 52

క. అనయము సగుణవిచారణ
మునకంటెను ముఖ్యమునంద్రు • మునివరులెల్లన్

ఘననిర్గుణాధికారం
బునుబూనుటముక్తియనుచు ♦ ముఖ 53

క. పిడువవలెమంత్రలయముని
యెడునూయలనిహామునందు ♦ నెప్పుడుమనుజుల్
కడురాజయోగమందినఁ
బుడమినిబడయుదురుముక్తి ♦ ముఖ 54

క. ముక్కుబిగఁబట్టకుండఁగ
గ్రక్కునవాగాలిమూట ♦ గట్టగవలెనెం
వెక్కుబయలంటబ్రాకిన
ముక్కంటీవాఁడెయోగి ♦ ముఖ 55

క. మానమునలోకదృష్టిని
గానంబడరాదుపరము ♦ కలవలపడినన్
మానుగనుభావదృష్టిని
బూనికఁగనువాఁడెయోగి ♦ ముఖ 56

క. తలపంగవెలుఁగుకవ్వల
వెలిఁగెడిమూవెలుఁగుఁజేరి ♦ వినుమాబయలున్
జెలువముగబయలఁగలపిన
పొలుచునునిశ్చలతపదవి ♦ ముఖ 57

క. ఇందునఁ నందున నెందున
నాదేహము లేక సర్వ ♦ సమమై వెలుఁగున్
ద్వంద్వరహితాత్మకుం డిల
పొందుగ నేకాలమందు ♦ ముఖ 58

క. చూడక చూచును జగముల
వేడుకఁ జేయును దెచేయు ♦ వింతగ నిట్లోఁ
గూడకను గూడుచుండును
వేడిమిగల సిద్ధయోగి ♦ ముఖ 59

క. ఎందునఁ జూచిన బ్రహ్మ
నందంబై తోఁచునట్టి ♦ నరున కుధరలో
నిందిత దుష్కర్మంబులు
పొందునె భయ యకలుష నాశ ♦ ముఖ 60

క. కర్తయు భోక్తయు గాకను
వర్తనముల నంటకుండు ♦ నసుఁడన్నిటిలో
వర్తించువాఁడె జీవ
న్ముక్తుండనఁ బరగు నెపుడు ♦ ముఖ. 61

క. కోరి భువి వంశధారా
తీరంబున వెలసి సకల ♦ దీనులకరుణా

పూరమునఁ బ్రోచుచుందువు
పూరితగంగాధరేశ ♦ ముఖ. 62

క. ఆదిని జంగమచిన్నది
పాదరమున విప్పతిరుపు ♦ శంభునిగాఁదా
పాదుకొని పూజసేయగ
మోదముతో వెలసితీవు ♦ ముఖ. 63

క. ముసు విశ్వకర్మనిర్మిత
మని భూజనులందు రామ ♦ హాలయమును మే
దినిఁదక్షిణకాశీయని
మొనసివచింతురుశివేశ ♦ ముఖ. 64

క. ధరరథము సూర్యచంద్రులు
వరచక్రములరయ శ్రుతులు ♦ వాజులుగానా
మురహరునిశరముగాఁగొని
పురములుఖండింపలేదె ♦ ముఖ. 65

క. స్నానముసంధ్యయుజపస
న్మానములనువదలియోగి ♦ మసలుచునుండున్
మానవులకెఱుకపడునే
పూనికతో వానిగుట్టు ♦ ముఖ. 16

క. తనుదాను దెలియలేకను
మనుజాధముఁడిహామునందు ♦ మరిరాళ్ళకునే
దినమునుపూజించునుగా
బ్బునసద్గురుబోధలేమి ♦ ముఖ. 67

క. ధరనాఱుచక్రములపై
వరమేరునగంబునందు ♦ వసియింపవె యా
పరశక్తితోడుతనుకా
పురమును జేయుచుమహేశ ♦ ముఖ. 68

క. ఘనషోడశమంత్రార్థం
బును దెలియనితత్వవేది ♦ పూర్ణత్వము జే
కొనఁజాలఁడెన్నిభంగుల
మునిజనహృదయాబ్జభృంగ ♦ ముఖ. 69

క. తనకోపముపశమించిన
తనకెవ్వరుపరులులేరు ♦ ధరనరయఁగనే
మనసాందీపవశిష్ఠులు
మునునడచినమార్గమిదియె ♦ ముఖ. 70

క. ఎచ్చట నేమిభుజించిన
నెచ్చటకేగిననుతనకు ♦ నేకొఱఁతయులే

దచ్ఛమగురాజయోగికి
ముచ్చటగా సంచరించు ♦ ముఖ. 71

క. పెరుగదు విరుగదుతరుగదు
కరుగదువినవొల్లదేమి ♦ కానదుసతమున్
పరిపూర్ణమై వెలుంగును
పురసంహార యచలమోపుడు ♦ ముఖ. 72

క. ధరబ్రహ్మమనఁగవేఱుగ
పరదేశమునందులేదు ♦ పరికింపగన
ద్గురుమూర్తికరుణకల్గిన
పురహరతనులోనె గలదు♦ ముఖ. 73

క. హరనీదుపంచముఖముల
వరపంచాక్షరములుద్భ ♦ వంబై జగతిన్
గురుగోప్యమంత్రమైచనె
మురహరధాత్రాదులకును ♦ ముఖ. 74

క. కాటఁకకొండలనడుమను
తేటగఁగనుపించుదారి ♦ తెలిసినపిదపన్
మేటియగునీప్రపంచము
బూటకముగఁదోఁచునపుడు ♦ ముఖ. 75

క. క్షీరమును నీరమునుధర
వేఱుగవిడఁదీయుహంస ♦ విధమునసుజనుం
డారయఁబ్రకృతిని బరమును
భూరిమతిన్వేఱుపఱచు ♦ ముఖ. 76

క. మనసుదృఢపఱుపఁజాలని
మనుజుఁడరణ్యమునకేగి ♦ మసలుచునున్నన్
ఘనమైనమోక్షమార్గం
బునుగాంచఁగలండెచూడ ♦ ముఖ. 77

క. చేసినదిచేయుచునుమును
పోసినదేపోసిమాయ ♦ పొట్టనుచాలం
గాసిపడిపెంచుదురుతుది
మోసంబునుజేసిపోవు ♦ ముఖ. 78

క. ఒకచోటరోగివలెవే
రొకచోభోగివలెదోఁచు ♦ నొక్కొకచోనూ
రకయోగితీరుగనుపడు
ముకుళితకరసాధులిలను ♦ ముఖ 79

క. నీనామందునబ్రహ్మము
మానుగచిద్రూపముగను ♦ మదిఁగాఁబడున్

మౌనమునఁ గురుఁడు శిష్యుని
పూనితో బోధఁ జేసె ♦ ముఖ 80

క. వివరింపవేయుచదువులు
నవిశేషముగఁ జదివియున్న ♦ నాత్మజ్ఞానం
బవగాహానంబుగల్గదు
భువిగురుసద్బోధ లేమి ♦ ముఖ 81

క. అనుభవమెఱిగినసాధులు
పనుపడితమమహిమనవని ♦ బ్రకటింపక గో
ప్యనవిపురుగప్పఁగనుని
ప్పనుబోలిచరింతురయ్య ♦ ముఖ 82

క. ఘనతరమగు సంసారం
బను పేరిటిమాయలందు ♦ నవసానము లే
దెనయుగఁదన తేజోజయ
మునఁగానిమఱొండు లేదు ♦ ముఖ 83

క. ఇతఁ డేనతఁ డే కాఁడని
మతిఁదలచునటంచు భ్రాంతి ♦ మగ్నుండగునీ
క్షితిసఖిలము నేననియా
ద్భుతలీలఁదలంచుయోగి ♦ ముఖ 84

క. సందేహరహితుఁడెందున
మందానందాబ్ధియందు ♦ మగ్నుండై గో
విందునిచక్రమువలెనిం
పొందుగప్రభగాంచునయ్య ♦ ముఖ 85

క. కలలోఁగనుపదార్థం
బులుమేల్కనిచూడనేమి ♦ బొడఁగననట్లే
విలసితమాయజగంబులు
పొలియునునిజదృష్టినరయ ♦ ముఖ 86

క. ధరనాత్మకావుకావని
యెఱుఁగందగునఖిలగుణము ♦ లెన్నగమదిని
బ్బరమైనచలమానిది
ముక్తహరసఖచిత్సమాధి ♦ ముఖ 87

క. మనముననెద్దియుఁగోరక
యునికిసమాధానమనియె ♦ యుత్తమమునుపా
వనమునుసుఖమును కేవల
మునుపరమనివృత్తియండ్రు ♦ ముఖ 88

క. చిత్తముచల్లనయగున
య్యుత్తమునకుజల్లనగుచు ♦ నుండుజగంబుల్
పొత్తుపడకున్నజగముం
బొత్తిగనగ్నివలెదోఁచు ♦ ముఖ 98

క. యుక్తాయుక్తము లెఱుఁగవి
రక్తుండై నన్ విసేక ♦ రతుఁడయ్యనులో
కోక్తిఁ జరించిన జీవ
న్ముక్తుండగుఁ దల్పనీఁను ♦ ముఖ. 90

క. సురకిన్నరగరుడోరగ
వరమునిముఖసన్నుతాంఘ్రి ♦ వారిజయుగళా
పరమేశ్వరకరుణాకర
పురసంహారత్రిగుణహారణ ♦ ముఖ. 91

క. పూరకము మొదలుగాఁగల
మారుతధారణలబుద్ధి ♦ మంతులుధీరో
దారధ్యానసమాధిని
పోరిజయింతురుగుమనంబు ♦ ముఖ. 92

క. పరికింప సర్వసముఁడగు
పరతత్త్వజ్ఞాని యడవి ♦ పాలైననుభూ
పురములఁ జరియించిననో
పురహరకొఱ తేమి లేదు ♦ ముఖ. 93

క. తలక్రిందుగ జరియించిన
నలవడునే బయలుబ్రహ్మ ♦ మందఱికిని లో
పలదృష్టినిలుపకున్నను
పొలుపుగపన్నగవిభూష ♦ ముఖ 94

క. అఖిలమునివినుతసద్గుణ
ముఖమునఁ దెలిసికొని శాంత ♦ మూర్తులు నీస
న్ముఖమునఁ జేరి సుఖాత్ముగ
ముఖలింగపురీశ యీశ ♦ ముఖ 95

క. హరవిశ్వేశ్వర భక్తుఁడు
సిరికల్యాణ కొత్తలంక ♦ శ్రీరామునకున్
వరపుత్రుఁడు ముఖలింగము
పురహా నిను వేఁడుమనియె ♦ ముఖ. 96

క. శ్రీమంతినవంశాంబుధి
సోముండగు భీమనకును ♦ శుభగుణవతికి
శ్రీమహిత వేంకమాంబకు
భూమిని సుతుఁడిరువురందు ♦ ముఖ. 97

క. గణుతింపనాదినారా
యణుఁడగ్రజుఁడాస్యుఁడతఁడ ♦ యాకలితుఁడు ధా
రుణినతని కీసనుజుఁడనై
పుణి వేంకటరత్నమునేను ♦ ముఖ. 98

క. వీరిరువురు కూరిమితోఁ
జేరిరి శుశ్రూషఁ జేయ ♦ చిరకాలంబీ
కారణగురుకృపచేతను
భూరిపడంబంది మీఁది ♦ ముఖ. 99

క. భవనీకు పేర శతకం
బవిరళముగ జెప్పుమనుచు ♦ నానందముగా
వినరింపఁ జెప్పినాఁడను
భువినాచంద్రార్కముగను ♦ ముఖ. 100

క. ఘనతరముగు నీశతకము
వినిభక్తిపఠించునట్టి ♦ విబుధుల కెన్నన్
అనయముమునిహాపరములుగొ
బ్బునచేకురునభ్రకేశ ♦ ముఖ. 101

క. శివతాడిమళ్లకులజుఁడు
సవిరళుఁడఁ ధ్యాత్మరతుఁడు ♦ నవనీసురుఁడున్
భువి వేంకటకవి నేలుము
భువనంబులఁ గీర్తివెలయ ♦ ముఖ. 102

క. మంగళముఖలింగేశ్వర
మంగళగంగాధరేశ ♦ మాహేశశివా
మంగళమోక్షదాయక
పుంగవతురగాధిరోహ ♦ ముఖ 103

క. నందనసంవత్సరమున
పొందుగ కార్తికశుద్ధ ♦ పూర్ణిమదినమం
దిందుగ్రహణమునందున
పొందుగనీకిడితిశతము ♦ ముఖ 104

మంగళహారతి—ఏకతాళం.

మంగళంబు శ్రీముఖేశ - మంగళంబు మారనాశ

మంగళంబు మామహేశ - మంగళంమహా

1. కాలకాలకాలకంఠ - ఫాలలోచనాకపాల

మాలశూలధారకా - దయాలవాలకా. మం

2. రుద్రవీరభద్రయాంగ - భిద్రనిర్ణిద్రసముద్ర

అద్రిజాధిపాకృపాస - ముద్రసన్నగహారా. మం

3. శేషభూషదోషశోష - రోషవేషవేదఘోష

ఘోషతోషకాప్రదోష - నటవిశేషకా. మం

4. అంగలింగభంగపుంగ - వాంతరంగసంగలింగ

అంగజారిలింగసర్వ - మంగళాధిపా. మం

5. అంబరాంబరాకృపావ - లంబసాంబక్షంబుధారి

శంబరారివైరి - యోదిగంబరాహరా. మం

6 తాడిమళ్ళవేంకటా - దాసుఁగావనీవటా

వేషి కూటువారికెల్ల - వెతలు లేవటా. మం

శ్రీగోదావరీతీరవాసులగు, తాడిమళ్ల వేంకట

కవికృత గ్రంథములు.

వెంక[illegible]శతకము.	0—1—0
[illegible]లింగేశ్వరశతకము.	0—[illegible]—0
[illegible]శతకము	0—1—0
[illegible]పాట.	0—0—6
హారతిపాట.	0—0—6
తులసిపాట.	0—0—6
శివలింగప్రకరణము.	0—1—0
[illegible]రామాయణము.	0—1—0

అచ్చుకానున్నవి.

అనర్ఘ[illegible]తత్త్వములు.	0—4—0
[illegible]కీర్తనలు.	0—4—0

తాడిమళ్ల వేంకటకవి,

నిడదవోలు.

కృష్ణాజిల్లా.